# కార్మిక సంఘాల సమ్మెను జయప్రదం చేయండి

జనోదయ,9 ఫిబ్రవరి,సంగెం :
సంగెం మం డల కేంద్రంలో కార్మిక సంఘాల నాయ కులు ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా ని ర్వహిస్తున్న సమ్మెను అన్ని రంగాలలో పనిచేస్తున్న కార్మిక సంఘాల సోదరులు జయప్రదం చేయాలని, కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం 29 లేబర్ కోడులను నాలుగు లేబర్ కోడులుగా మారుస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా, కనీస వేతనాల పెంపు కొరకు మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల కార్మిక సంఘం నాయకులు సహకరించి విజయవంతం చేయాల్సిందిగా కోరనైనది. వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మిక యజమానులకు నోటీసులు ఇవ్వడమైనది. ఈ కార్యక్రమంలో నాయకులు ధూపాకి రాజు, పొలబోయిన శ్రీనివాస్,కుంగునూరు కుమార్,కొమురెల్లి,నీరటి రాజు,మెట్టుపెల్లి ప్రవీణ్,శంకర్, నాగరాజు, రాజేష్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి ఫిర్యాదులను తక్షణం పరిష్కరించాలి

డిప్యూటీ కమిషనర్ డి.శశి రేఖ



జనోదయ, శేరిలింగంపల్లి ఫిబ్రవరి 9 :
శేరిలింగంపల్లి మియాపూర్ సర్కిల్ లో (48) సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ డి.శశి రేఖ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సెక్షన్ ఏఎంసీ బిక్ష పతి, ఏసీపీ రాణి, డీఈ (ఎస్ డబ్ల్యు ఎం) వశిధర్, ఏఎంఒహెచ్ శ్రీకాంత్ రెడ్డి, ఎస్ఎస్ శ్రీనివాస్, ఇంజినీరింగ్ సెక్షన్ శ్రీదేవి, ఎంటమాలజీ సెక్షన్ ఆర్. చిన్న, వెటర్నరీ సెక్షన్ టి.సంజయ్ రెడ్డి, యూబీడీ సెక్షన్ సతీష్ బాబు, యూసీడీ సెక్షన్ వీణ, ఎలక్ట్రికల్ సెక్షన్ శివ శంకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిసి మాట్లాడుతూ .. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను అలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను డిప్యూటీ కమిషనర్ డి.శశి రేఖ ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన పిర్యాదులు ఈ విధంగా నమోదయ్యాయి: టౌన్ ప్లానింగ్-16, ఇంజినీరింగ్- 05, యూబీడీ-01, రెవెన్యూ-02 మొత్తం ఫిర్యాదులు -24

# బుగ్గ బీటీ రోడ్డుకు మరమ్మతులు

జనోదయ, బెల్లంపల్లి, ఫిబ్రవరి 9:




ఈనెల 15న మహాశివరాత్రి సందర్భంగా బుగ్గ దేవస్థానం వద్ద మూడు రోజులపాటు జరిగే జాతరకు భక్తులు పెద్ద ఎత్తున తరలి రానుండటం తో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వార్డు సభ్యులు భావండ్లపల్లి భరత్, బుగ్గ రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు చేపడుతున్నారు. ఇటీవలనే కన్నాల గ్రామం నుండి బుగ్గ దేవస్థానానికి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కృషితో అధికారులు బీటి రోడ్డు నిర్మించారు. అటవీ ప్రాంతంలో మూల మలుపు వద్ద రోడ్డు రెండు వైపులా కోతకు గురైంది. దీంతో ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా బీటీ రోడ్డుకు రెండు వైపులా మొరం వేసి వెడల్పును పెంచారు. బీటీ రోడ్డు కింద కాలువ నీరు వెళ్లేందుకు సిమెంట్ పైపులను జెసిబి సహాయంతో అమర్చారు. మూల మలుపు వద్ద రోడ్డు రెండు వైపులా కోతకు గురై ప్రమాదాలు జరిగే అవకాశాలు ఏర్పడడంతో జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా మరమ్మతులు చేపడుతున్నట్లు వార్డు సభ్యులు భరత్ చెప్పారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న 10వార్డు బీజేపీ అభ్యర్థి

జనోదయ,హుజూరాబాద్ ఫిబ్రవరి 09
హుజూరాబాద్ మున్సిపల్ ఎన్నికల ప్రచారం సోమవారంతో ముగియనుంది... అందులో భాగంగా హుజురాబాద్ మున్సిపల్ 10వ వార్డ్ అభ్యర్థి కొలుగురి సుమలత సుమన్ ప్రచారంలో దూసుకుపోతున్నారు.తన గెలుపే లక్ష్యంగా ప్రతి వాడవాడ తిరుగుతూ సమస్యలను గుర్తిస్తూ తన గెలుపు పక్క అంటూ తన దైన శైలిలో ప్రచారం చేస్తు వార్డ్ మన్ననలు పొందుతున్నారు.100 శాతం తన గెలుపు ఖాయమని ధీమాతో ఉన్నారు. కేవలం మెజార్టీ కోసమే పోరాడుతున్నామని కచ్చితంగా చెపుతున్నారు. స్థానిక సమస్యల కు పరిష్కారం చూపిస్తానని హామీ ఇవ్వడంతో కాలనీ వాసులు ఆసక్తి చూపిస్తున్నారు.





## ప్రచారం ముగిసిన వెంటనే
# బయటి వ్యక్తులు వెళ్లాలి

పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ హెచ్చరిక



జనోదయ, హనుమకొండ:
వరంగల్ పోలీస్ కమి షనరేట్ పరిధిలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా రేపు సాయంత్రం 5 గంటలతో ఎన్నికల ప్రచారం ముగియనుందని, ఆ తర్వాత ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో బయటి వ్యక్తులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఉండరాదని పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జనగామ, ఘన్పూర్, పరకాల, నర్సంపేట, వర్ధన్నపేట పట్టణాల్లో ఎన్నికల ప్రచారం ముగియనున్న నేపథ్యంలో ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రచార సిబ్బంది,సంబంధిత వ్యక్తులంతా రేపు సాయంత్రం 5 గంటలలోపు తమ తమ స్వస్థలాలకు తిరిగి వెళ్లాలని ఆదేశించారు. నిర్దేశిత సమయం తర్వాత కమిషనరేట్ పరిధిలో అనవసరంగా సంచరిస్తున్న వారిని గుర్తించినట్లయితే ఎన్నికల నిబంధనలు, చట్టప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా, నిర్వహించేందుకు ప్రజలు, రాజకీయ పార్టీలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని కోరారు.

## బుగ్గ అన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో
# భక్తులకు ఉచిత అన్నదానం



జనోదయ, బెల్లంపల్లి, ఫిబ్రవరి 9 :
బెల్లంపల్లి మండలంలోని కన్నాల గ్రామపంచాయతీ పరిధిలో గల శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం భక్తులకు దాత దేవానందం ప్రభావతి దంపతుల ఆధ్వర్యంలో ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో జి. బాపురెడ్డి,అన్నదాన ట్రస్ట్ చైర్మన్ మాసాడి శ్రీదేవి శ్రీరాములు, బెల్లంపల్లి తహసిల్దార్ కృష్ణ, బెల్లంపల్లి, తాండూర్ ఎంపీడీవోలు ఆర్. మహేందర్, శ్రీనివాస్, బెల్లంపల్లి 3 వ టౌన్ ఎస్ ఐ రామకృష్ణ, డి ఎల్ పి ఓ సతీష్, బెల్లంపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మి, బుగ్గ దేవ స్థానం ఉత్సవ కమిటీ చైర్మన్ దూడం మహేష్, సభ్యులు ఎం . బాలకృష్ణ, భరత్, సుంకరి రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# 3,17,18 వార్డుల్లో ఎమ్మెల్యే ప్రచారం



జనోదయ, బెల్లంపల్లి, ఫిబ్రవరి 9:
మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా సోమవారం బెల్లంపల్లి పట్టణంలోని 3, 17, 18 వార్డుల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు పోరండ్ల సత్యవతి, రాగం శెట్టి సతీష్, తస్లీనా సుల్తానా బేగంలను ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే గడ్డం వినోద్ ప్రచారం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని చెప్పారు. బెల్లంపల్లి మున్సిపాలిటీ అన్ని విధాల అభివృద్ధి పథంలో నడిపించాలంటే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ కార్యకర్తలుపాల్గొన్నారు.

# ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తా

**7వ వార్డు**
**బీఆర్ఎస్ అభ్యర్థి బండారి రవీందర్**



**జనోదయ, మందమర్రి ఫిబ్రవరి 9:**

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో 7వ వార్డ్ కౌన్సిలర్‌గా తనను ఆదరించి గెలిపిస్తే వార్డ్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని బీఆర్ఎస్ అభ్యర్థి బండారి రవీందర్ స్పష్టం చేశారు. సోమవారం వార్డు పరిధిలోని సాయి కుటీర్, బాలాజీ టౌన్ షిప్, జిఎంఆర్ కాలనీ లలో పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను ఓటు అభ్యర్థిస్తూ విస్తృతంగా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి ప్రజలకు తన వంతుగా నిస్వార్థంగా సేవలు అందించేందుకు పోటీలో ఉన్నానని తనను ఆదరించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. తాను గెలిచిన వెంటనే మొదటి ప్రాధాన్యతగా మౌలిక వసతుల కల్పన పై దృష్టి సారించి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానన్నారు. వార్డులో మౌలిక వసతుల కల్పనలో బాగంగా గెలిచిన వెంటనే మొదటి ప్రాధాన్యతగా నూతన కాలనీలలో రోడ్ల నిర్మాణంతో పాటు డ్రైనేజీల నిర్మాణం, వార్డ్ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తానన్నారు. వార్డు పరిధిలో అర్హులైన వృద్ధులు, వితంతు, దివ్యాంగులకు పెన్షన్ లు మంజూరుకు కృషి చేస్తానన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలుకు కృషి చేయడంతో పాటు ప్రజల కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటానన్నారు. అంతే కాకుండా నిరుపేద విద్యార్థుల ఉన్నత చదువులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని స్పష్టం చేశారు. వార్డ్ ప్రజలు తనను ఆదరించి కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మద్దతుదారులు వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

## వార్డ్‌ను అన్ని రంగాల్లో
# అభివృద్ధి చేసి చూపిస్తా

**-19వ వార్డ్ అభ్యర్థి గాండ్ల వీణ -**



**జనోదయ, మందమర్రి ఫిబ్రవరి 9:**

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో 19వ వార్డ్ కౌన్సిలర్‌గా తనను ఆదరించి గెలిపిస్తే వార్డ్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గాండ్ల వీణ – సమ్మన్న స్పష్టం చేశారు. సోమవారం వార్డు పరిధిలోని కాలనీ లలో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను ఓటు అభ్యర్థిస్తూ ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ నిస్వార్థంగా వార్డ్ ప్రజలకు సేవలు అందించేందుకు పోటీలో ఉన్నానని తనను ఆదరించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. వార్డులో ప్రజలకు కనీస సౌకర్యాలు, మౌలిక వసతుల కొరత తీవ్రంగా ఉందని తాను గెలిచిన వెంటనే మొదటి ప్రాధాన్యతగా రోడ్ల నిర్మాణం తో పాటు డ్రైనేజీలు నిర్మాణం చేపట్టి వార్డును అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు చిత్త శుద్ధితో కృషి చేస్తానన్నారు. వార్డు పరిధిలో అర్హులైన వృద్ధులు, వితంతు, దివ్యాంగులకు పెన్షన్ లు మంజూరుకు కృషి చేస్తానన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలుకు కృషి చేయడంతో పాటు ప్రజల కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటానన్నారు. రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి , పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ ల సహకారంతో వార్డ్ అభివృద్ధికి కృషి చేయనున్నట్లు తెలిపారు. వార్డ్ ప్రజలు తనను ఆదరించి చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## ఘనంగా
# తాండ్ర కుమార్ స్మారక క్రీడోత్సవాలు



**జనోదయ : శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 9 :**

మియాపూర్ శ్రీ చైతన్య క్రీడాల మైదానంలో ఫిబ్రవరి 6,7,8,( 2026) తేదీలలో అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో అమరజీవి కామ్రేడ్ తాండ్ర కుమార్ స్మారక క్రీడా ఉత్సవాలలో ఆటల పోటీలో ఆసక్తితో ఉత్సాహంతో కబడ్డీ 17, క్రికెట్ 17 జట్టులు పాల్గొని ఈ మూడు రోజులు ఉత్సాహంగా పాల్గొని ఆడి, వారి వారి క్రీడ నైపుణ్యాన్ని ప్రదర్శించాయి. క్రికెట్‌లో 16 టీమ్స్ నీ జయించి కామ్రేడ్స్ ఎలెవన్ జట్టు మొదటి స్థానంలో నిలిచింది.కబడ్డీలో 16 జట్టులను జయించి మియాపూర్ న్యూ కాలనీ విజేతలుగా నిలిచారు. విజేతలకు హైకోర్టు అడ్వకేట్ ఎ జి పి తాండ్ర రమేష్ మరియు ఇస్లావత్ దశరధ్ నాయక్ యం సిపిఐ(యు) మియాపూర్ కార్యదర్శి ట్రోఫీలు, నగదు బహుమతి అందచేశారు. కార్యక్రమానికి హాజరైన అతిథుల కనకమడి సురేందర్ గౌడ్ టీపీసిసి లీగల్ సెల్ కన్వీనర్, ప్రముఖ న్యాయవాదులు శివ, కృష్ణ,తాండ్ర వేణు ,రాజశేఖర్, సి పి ఎం నాయకులు కృష్ణ మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ ఇతర బహుమతులు అందచేశారు.

నిర్వాహకులు అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో గ్రేటర్ కన్వీనర్ ఎం శ్రీకాంత్ అధ్యక్షతన జరి గిన అమరజీవి కామ్రేడ్ తాండ్ర కుమా ర్ స్మారక క్రీడా ఉత్సవాలకు ముగింపు కార్యక్రమానికి అఖిల భారత ప్రజాతం త్ర విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు పల్లె మురళి మాట్లాడుతూ క్రీడాల వల్ల కొత్త వ్యక్తులను కలిసి స్నేహ బంధాన్ని బలోపేతానికి, సామాజిక నైపుణ్యాన్ని పెంపొందించడానికి అలాగే క్రీడాల వల్ల మానసిక ఒత్తడికి తగ్గించి, ఆందోళన నుండి ఆత్మవిశ్వాసాన్ని రూపొందించబ డుతుంది, క్రీడాల వలన చదువుపైన ఏకాగ్రత పెరుగుతుంది, నాయకత్వ లక్షణాలు, సమస్యలను పరిష్కరించే సామర్థ్యం పెరుగుతుంది, అలాగే క్రీడల వల్ల, మానసికంగా ఉల్లాసం,శరీర ఆరోగ్యం, సామాజిక సంబంధాలు, స్నేహబంధం, సామాజిక మాధ్యమాలకు ఆన్లైన్ గేమ్స్ కి దూరంగా ఉండడం , విద్య ప్రయోజనాలు, అదేవిధంగా చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, క్రీడాల ద్వారా భవిష్యత్ మంచి గా ఉంటుందని అన్నారు .మియాపూర్ డివిజన్ లో మినీ స్పోర్ట్స్ స్టేడియం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో, యంసిపి ఐయు (యు )గ్రేటర్ హైదరాబాద్ కమిటీ సభ్యులు యార్లగడ్డ రాంబాబు, మ హిళా సంఘ నాయకులు జి శివాని, ఎండీ సుల్తానా బేగం, రజియా బేగం, శ్రీలత, పార్టీ సభ్యులు ఎం రాములు, విద్యార్థి సంఘం నాయకులు అరుణ్, రాజు, రాంబాబు, సురేష్, నవీన్ ,క్రీడాకారులు యువకులు స్థానిక ప్రజలు భారీ ఎత్తున హాజరై వీక్షించారు.

## ఆదరించండి నిస్వార్థంగా సేవ చేస్తా

**7వ వార్డు స్వతంత్ర అభ్యర్థి గుర్రం శ్రీనివాస్**



**జనోదయ, మందమర్రి ఫిబ్రవరి 9:**

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో 7వ వార్డ్ ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందిం చేందుకు కౌన్సిలర్‌గా పోటీ చేస్తున్నానని తనను ఆదరించి గెలిపించాలని స్వతంత్ర అభ్యర్థి గుర్రం శ్రీనివాస్ స్పష్టం చేశారు. సోమవారం వార్డు పరిధిలోని జర్నలిస్ట్ కాలని,బాలాజీ టౌన్ షిప్, పద్మావతి కాలని, సాయి కుటీర్ కాలనీలలో విస్తృతంగా ప్రచారం చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను ఓటు అభ్యర్థిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన వంతుగా వార్డ్ ప్రజలకు సేవలు అందించేందుకు పోటీలో ఉన్నానని తనను ఆదరించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. వార్డు ప్రజలకు స్వచ్ఛందంగా సేవ చేసేందుకు ముందుకు వచ్చానని తనను ఆదరించాలని కోరారు. వార్డ్ లో కనీస సౌకర్యాలు, మౌలిక వసతుల కొరత తీవ్రంగా ఉందని తాను గెలిచిన వెంటనే మొదటి ప్రాధాన్యత గా రోడ్ల నిర్మాణంతో పాటు డ్రైనేజీల నిర్మాణం చేపట్టి వార్డు అన్ని విధాల అభివృద్ధి కి కృషి చేస్తానన్నారు.వార్డు పరిధిలో ధార్మిక సేవా కార్యక్రమంలో బాగంగా తన సొంత స్థలంలో రామాలయం నిర్మాణం చేపడతానన్నారు. అర్హులైన వృద్ధులు, వితంతు,దివ్యాంగుల పెన్షన్‌ల మంజూరుకు కృషి చేస్తానన్నారు.

జన్మదినోత్సవాలు,
పదవీ విరమణ
శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190

